## దాతల నేతృత్వంలో కోటికుంకుమార్చన

### ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు



**బుచ్చి జులై 18 ప్రభాతవార్త** దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ అనుమతితో దాతల నేతృత్వంలో కోటికుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు.జొన్నవాడలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు 2018లో నేను చైర్మన్‌గా ఉన్న సమయంలో కోటి కుంకుమార్చన కార్యక్రమం పూర్తి అయిన తరువాత 9 లక్షలు మిగిలింది. దానిని ప్రత్యేక అకౌంట్‌లో వేయడం జరిగింది.కోటికుంకుమార్చనకు దాతల ద్వారా అనుమతి కోరి ఆయన అనుమతితోనే చేస్తున్నట్లు తెలిపారు.నేను చైర్మన్‌గా ఉన్న సమయంలో ఆలయ అభివృద్దికి చిత్తశుద్దితో చేస్తున్నాం అని తెలిపారు .ఆలయ అభివృద్ధి విషయంలో ఎటువంటి అవకతకవలు జరగలేదని ఎటువంటి విచారణ అయినా చేసుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్తి స్దాయిలో జమా,ఖర్చులు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు తెలిపారు. కోటికుంకుమార్చనకు సంబంధించి దాతలకు ఒక్కోక్క కార్యక్రమాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు.అమ్మవారికి జరిగే కోటికుంకుమార్చన కార్యక్రమం ఎంతో చిత్తశుద్దితో దాతల దాతృత్వంతో చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. 11 రోజులు ఈకార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నాం .అమ్మవారి భక్తులు మేము ఈకార్యక్రమంలో పాలుపంచుకుంటామని ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.

## వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు జగనన్న శ్రీకారం



**ఆత్మకూరు, జులై18 ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో 95.40లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి విద్య, వ్యవసాయం, వైద్యంపై ప్రత్యేక దృష్టిసారిస్తూ ప్రజలందరికీ సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి అత్యుత్తమ వైద్యుసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి వ్యవస్థలో సమూల మార్పులకు ముఖ్యమంత్రి పూనుకున్నారన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో ప్రనతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. చిరువ్యాపారులను ఆదుకునేందుకు జగనన్న తోడు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అందజేశారని , వడ్డీభారం మొత్తం రాష్ట్ర ప్రనభుత్వమే భరించి వారికి 10వేలు వంతున రుణాలు అందజేస్తున్నారన్నారు. ప్రజలందరిని ఆర్థికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆర్థిక భరోసాకు ప్రనస్తుతం ఫలితాలు వస్తున్నాయని, సంవత్సరం కాలంపాటు రావాల్సిన 91శాతంజిఎస్‌టి కేవలం మూడు నెలల్లో వస్తుండడం దీనికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేయడంతోపాటు అందికి ఆర్థిక భరోసా కల్పించడంతోనే ఇది సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమ పాలనకు రానున్న 2024ఎన్నికల్లో 175కు 175 స్థానాల్లో విజయం సాధిస్తామని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే అనేక మీడియా సంస్థల ద్వారా ఈ విషయమై స్పష్టమైందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణకుమారి, డిఎంఅండ్‌హెచ్‌ఓ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మెన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ లు డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి,సర్దార్, మాజీ జడ్పీటిసి సభ్యులు డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్‌కమీషనర్ నాగేశ్వరరావ్, మున్సిపల్‌కౌన్సిలర్లు , వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో కొరవడిన నాణ్యత



**కందుకూరు, జూలై 18, ప్ర భాత వార్త** కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడింది.అవినీతి ఇబ్బడిముబ్బడిగా జరుగుతోంది. కాంట్రాక్టర్లు,మున్సిపల్ అధికారులు కుమ్మకై అభివృద్ధి పనులను నాసిరకంగా చేస్తున్నారు.కొందరు మున్సిపల్ సిబ్బంది కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతుండటంతో పనుల్లో నాణ్యత కొరవడింది. కందుకూరు పురపాలక సంఘంలో వివిధ వార్డులో 30కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులకు కేటాయించారు.ఇందులో భాగంగా సిమెంట్ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు.మున్సిపల్ అధికారులు టెండర్లు నిర్వహించి సిమెంట్‌రోడ్లు,డ్రైన్లు నిర్మాణానికి అనుమతినిచ్చారు.అయితే వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ పనుల్లో నాణ్యత లేకుండా పోయింది.నాసిరకంగా పనులు చేస్తున్నారు.మున్సిపల్ ఉన్నతాధికారుల,ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ సక్రమంగా చేయకపోవడంతో ఇలా నాసిరకంగా పనులు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.30ఏళ్లపాటు ఈ నిర్మాణ పనులు ఉండాల్సి ఉండగా కేవలం కొన్నాళ్లకే పాడయ్యే పరిస్థితి ఎదురవుతోంది. గత ప్రభుత్వ హయాంలో కొందరు రాజకీయ నేతలే తన అనుచరుల దగ్గరే పరసంటేజ్ తీసుకుని పనులను అప్పజెప్పడంతో పట్టణంలో పలుచోట్ల ఏడాది తిరగక ముందే రోడ్లు దెబ్బతిన్నాయి.మురుగుకాలువలు కూలిపోయాయి.ఇప్పుడు అదే పరిస్థితి ఎదురవుతోంది.ప్రస్తుతం పట్టణంలో 30కోట్ల రూపాయలకు పైగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో రాజకీయ నాయకుల జోక్యం లేకున్నా అధికారులు,కాంట్రాక్టర్లు మాత్రం ఈ పనులు నాసిరకంగా చేపడుతున్నారు.అధికారులు,కాంట్రాక్టర్లు కుమ్మకై పలుచోట్ల ఈ పనులను సరిగా చేయడంలేదు.కనీసం క్యూరింగ్ కూడా చేయడంలేదు.పట్టణంలోని వివిధ వార్డుల్లో సిమెంట్‌రోడ్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సిమెంట్,కంకర,ఇసుక సమపాలనలో వినియోగించలేదు.ఈ సిమెంట్ రోడ్లు 21రోజుల పాటు నీటితో తడపాల్సి ఉండగా కనీసం వారం రోజులపాటు కూడా సిమెంట్ రోడ్లను తడపటంలేదు.మరికొన్ని చోట్ల డ్రైన్లు నిర్మాణంలో కూడా నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. పట్టణంలో ఈ నాలుగేళ్లలో ఒకేసారి 30కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం కేటాయించింది.అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారు.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ మనోహర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా నిబంధనల మేరకు పనులు జరిగేలా చూస్తామని,అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు.ఎక్కడ నాణ్యత కొరవైందో ఆ ప్రాంతంలో కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వృద్ధుడు ఆత్మహత్య



**నెల్లూరు క్రైమ్, జూలై 18, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు సమీపంలో 65ఏళ్ల వృద్ధుడు రైలు కిందపడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి మృతి క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ హరిచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి ఆతన్మత్య చేసుకొనే ఉద్దేశంతోనే రైలు కింద పడి మరణించినట్లు తెలిపారు. మృతదేహంపై గ్రేరంగుపై తెలుపు రంగు అడ్డ గీతలు గల హాఫ్ హ్యాండ్స్ టీ షర్ట్, బ్లూ తెలుపు రంగు నిలువు గీతలు గల లుంగీ, ఎరుపు రంగు మొలతాడు, తెలుపురంగు జంధ్యం ఉన్నట్లు తెలిపారు. మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే రైల్వే పోలీసులు సంప్రదించాలని కోరారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## సరోగసి ఫెర్టిలిటీ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**నెల్లూరు జూలై 18, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలోని ఫెర్టిలిటీ ( అసిస్టెట్ రీప్రొడిక్టివ్ టెక్నాలజీ) సరోగసి కేంద్రాల యజమానులు తప్పనిసరిగా రిజిష్టర్ చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య తెలిపారు. ఏఆర్‌టి నేషనల్ పోర్టల్‌లో నిర్దేశించిన రిజిస్ట్రేషన్ రుసుము మొత్తం డిడి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వీటిని జిల్లా స్థాయి తనిఖీ బృందం పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ జారీకి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీకి సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. అనుమతులులేని స్కానింగ్ కేంద్రాలు, ఏఆర్‌టి కేంద్రాలపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని డీఎంహెచ్ఓ పెంచలయ్య హెచ్చరించారు.

## దేశానికే ఆదర్శంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ



**తోటపల్లిగూడూరు, జూలై 18, ప్రభాతవార్త** మండలంలోని వెంకన్నపాలెంలో జగనన్న సురక్ష శిబిరాన్ని మంత్రి ప్రారంభించి లబ్దిదారులకు దృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోని 29 రాష్ట్రాలలో ఎక్కడా కూడా మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లేవని, ఇంటి వద్దకే పెన్షన్, రేషన్ అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2750 పింఛన్‌ను అర్హులందరికి అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. పేదలకు ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందించేందుకు మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల వైపు అనేక రాష్ట్రాలు ఆసక్తి కనపరుస్తున్నాయని చెప్పారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని, అర్హులందరికి సమగ్రంగా, సంపూర్ణంగా సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందించడమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించే 15 వేల జగనన్న సురక్ష శిబిరాల్లో 2.65 లక్షల మంది వాలంటీర్లు, 1.50 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు, 3 వేల మంది మండల స్థాయి అధికారులు పాల్గొంటారని ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గం చూపుతున్నారని అన్నారు. గతంలో అధికారుల చుట్టూ ప్రజలు తిరిగే వారని, ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చిందన్నారు. రైతులెవ్వరూ కార్యాలయాల చుట్టూ తిరిగకుండా రెవెన్యూ సమస్యలను కూడా సత్వరం పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజాప్రతినిధులు చిల్లకూరు సుధీర్‌రెడ్డి, తలమంచి సురేంద్రబాబు, దువ్వూరు గంగాధర్‌రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీకి అవమానం.. సభలో మాట్లాడకుండా అడ్డుకున్న వైనం



**వరికుంటపాడు,జూలై 18,ప్రభాతవార్త :** అధికార వైసీపీలో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. తమ సత్తా చాటుకునేందుకు ఎవరి ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లెలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారపార్టీకి చెందిన వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు ప్రొటోకాల్ ప్రకారం వేదికపైన ఉండగా ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ వర్గానికి చెందిన నాయకులు వైస్ ఎంపీపీ వేదికపై ఉండకూడదని అధికారులకు ఒత్తిడి తీసుకొచ్చారు.వారు తలలు పట్టుకొనే పరిస్థితి నెలకొంది. తేల్చుకోలేని అధికారులు ఉన్నతాధికారులతో చరవాణి ద్వారా చర్చించారు. చివరికి వేదికపై ఉండవచ్చని నిర్ధారణ చేసుకున్న తరువాత అభ్యంతరం తెలిపిన వర్గం వారికి నచ్చచెప్పారు. సభలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే విధంగా వాలంటీర్లు అధికారులు ప్రసంగించారు. తాను కూడ 2 నిమిషాలు మాట్లాడుతానని అధికారులను కోరగా ఎంపీపీ వర్గం నాయకులు అభ్యంతరం తెలుపుతూ వేదిక వద్దకు రావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అధికారులు కూడ ప్రసంగించవద్దని చెప్పడంతో ప్రజలతో తాను ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధినని తనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించే అవకాశం ఇవ్వకుండా అవమానపరచడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. తాను ఈవిషయంను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళాతనని అన్నారు. బీసీ వర్గానికి చెందిన నేతను కావడంతోనే తనను మాట్లాడనీయకుండా అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తనను ఆహ్వానిస్తేనే తాను కార్యక్రమానికి వచ్చానని ,వేదికపైకి పిలిచి మరి అవమానిస్తారా అంటూ ఆక్రోసాన్ని వెలిబుచ్చారు.ముఖ్యమంత్రి మాత్రం కులాలు ,మతాలను,పార్టీలను చూడకుండ పాలన అందిస్తుంటే ఇక్కడ మాత్రం ప్రజా ప్రతినిధులకే వర్గాల పేరుతో అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.దీనికి అధికారులు కూడా వత్తాసు పలకడం ఏమిటి అంటూ ప్రశ్నించారు.కొంతమంది సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణగగా, అనంతరం కార్యక్రమములో భాగంగా లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ,తాహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ ,ఎంపిడిఓ విజయ్‌భాస్కర్‌రావు, సర్పంచ్‌లు ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి,మేడిద నారాయణమ్మ,ఎంపిటిసి సభ్యురాలు వసంతకుమారి,మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జిలానిభాష,వైస్ సర్పంచ్ లు రసూల్ ,పాతల సుబ్బరత్నమ్మ,ఎపిఓ హజరత్ నాయక్,పంచాయతీ కార్యదర్శి బద్దెపూడి హరి ,గ్రామ వాలంటీర్లు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలి



**నెల్లూరు జూలై 18, ప్రభాతవార్త-వైద్యం** ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలని, వారిపై అదనపు భారాన్ని మోపరాదని ఏపీ ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు రకరకాల యాప్‌ల పేరుతో ఒత్తిడిని పెంచుతున్నారన్నారు. దానిని వ్యతిరేకిస్తూ ఆశావర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో డిఎంహెచ్‌ఓ కార్యక్రమాన్ని ఆశా జిల్లా కమిటీ చేపట్టింది. ఆశా వర్కర్ల రాష్ట్ర యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో సంతపేట నుండి డీఎంహెచ్‌ఓ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించి, జిల్లా అధికారి డీఎంహెచ్‌ఓకి వినతిపత్రం అందించారు. సోమవారం రాత్రి నుండే ఆశాలు ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు వీలు లేకుండా అడ్డు చెపుతూ జిల్లా స్థాయి అధికారులు విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేశారు. అదే సమయంలో ధర్నాలో పాల్గొంటామంటూ ఆశాలు జిల్లా కేంద్రానికి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో ఎక్కడికక్కడ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. అలాగే కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు ఆశాలను నిర్బదించారు. ఈ సమాచారం తెలిసిన ఆశా వర్కర్లు యూనియన్ నాయకులు ఈ చర్యలను ప్రభుత్వం పిరికిపంద చర్యలకు పాల్పడుతుందన్నారు. ఆశాలను నిర్భందించడం దుందుడుకు చర్యగా అభివర్ణించారు. ధర్నా కార్యక్రమానికి ఏపీ ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల పనిభారం తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 27 రకాల రికార్డులను కూడా ఆశాల చేత పనిచేయించడం దారుణమన్నారు. కనీసం ఆశాలకు ఆండ్రాయిడ్ ఫోనులను ఇవ్వకుండా 2జీ సిమ్ ఫోనులను అందచేయడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే వారికి పనిభారాన్ని ప్రభుత్వం తగ్గించని పక్షంలో నిరంతర పోరాటాలకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు, ఆశాలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణక్రాక ఆర్.బి.కెలో అవినీతి ఆరోపణలు...ఆందోళనకు దిగిన రైతులు



**జలదంకి, జులై18, ప్రభాతవార్తః** కర్షకులకు మైరుగైన సేవలు అందించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ రైతుబరోసాకేంద్రాలను ఏర్పాటుచేస్తే కొందరు సిబ్బంది దనార్ధనతో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు తవ్రచర్చనియాంశమైంది.ప్రస్తుత వాలంటీర్ల వ్యవస్తపై ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్న తరుణంలో ఈఉదంతం వెలుగుచూపడం మండలంలో విశేషంగ చెప్పుకుంటున్నారు..మండల పరిధిలోని బ్రాహ్మణక్రాక మేజర్‌పంచాయతీలో బయటపడ్డ ఈగోల్‌మాల్‌పై రైతులు ఆక్రోశం వెళ్ళకక్కుతున్నారు.2022 ఖరీఫ్ సీజన్‌లో పంటనష్టం అంచనాలు బాదితరైతలు అందాల్సినసాయం ప్రక్కదారిపట్టిందని స్తానిక రైతలులు లబోదిబోమంటు మంగళవారం ఆందోళనకు దిగారు.ఉదయం ఆర్.బి.కేంద్రం వద్దకు బారీగా చేరుకున్న రైతంగం ఈఅవినీతిపై ఆక్రోశం వెళ్ళగక్కారు.అగ్రికల్చర్ అసిస్టెంటు,వాలంటీర్లు కర్షకులు కడుపుకొట్టారంటు బావురుమన్నారు.షుమారు కోటి రూపాయల వరకు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.నగదుమొత్తాన్ని వాలంటీర్ల బందువుల ఆకౌంటులోకి బదిలీచేశారని నిలదీశారు.నిన్నకాక మొన్న ఉద్యోగాలలో చేరి చిన్నవయస్సులోనే దనదాహంతో తప్పుడుపనులకు పాల్పడిన వీరిపై రచ్చలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్‌చేశారు.దీనిపై వ్యవసాయశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ సుధాకర్‌రాజు జలదంకి వ్యవసాయశాఖ కార్యాలయానకి విచ్చేశారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న వి.ఎ.ఎ,వాలంటీర్లను పిలిపించి విచారించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు పంటనష్టంలో అవకతవకలు తమదృష్టికి రాలేదని ఆరోపణలు వచ్చిననేపద్యంలో విచారించేందుకు వచ్చామని తెలిపారు.నిజనిర్ధారణ వేస్తామని ఆవిచారణలో తేలితే భాద్యులపై తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని వివరించారు.

## సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష



**బుచ్చి జులై 18 ప్రభాతవార్త** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 20 వవార్డు వవ్వేరులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న సందర్బంగా ఆమె మాట్లాడుతు ఈకార్యక్రమం చాలా అద్బుతమైన కార్యక్రమం అని చెప్పారు.11 రకాల సర్టిఫికేట్లు ఈకార్యక్రమం ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. గడగడపకు కార్యక్రమం కూడా చాలా మంచి కార్యక్రమం అని ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించవచ్చునని తెలిపారు. అనంతరం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి ఏ కార్య క్రమం చేసిన ఒ చరిత్ర అని అన్నారు.అనేక సంవత్సరాల నుండి ప్రజలు రకరకాల సర్టిఫికేట్లు రాక కార్యాలయాలు చుట్టు తిరిగే వారు ,గత ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమీటిలు ముడుపులు తీసుకొని ఇప్పించే వారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇవ్వన్ని గమనించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.రాష్ట్రంలో ఎమ్మెల్యేలందరు గడగడపకు వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమపథకాలు వివరించి వారి సమస్యలు తెలుసుకోవడం ఒ అద్బుతమైన కార య క్రమం అని అన్నారు.వవ్వేరులో 725 సర్టిఫికేట్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.కోవూరు నియోజకవర్గంలో 75సచివాలయాల పరిధిలో 86వేల 556 గడపలకు తిరగడం జరిగిందని చెప్పారు.ఆగష్టు 25 కల్లా లక్షా 7 వేలు తిరిగి పూర్తి చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు.వవ్వేరు పంచాయితీ పరిధిలో రోడ్డు నిర్మాణం పెండింగ్‌లో ఉంది.సుమారు సంవత్సరం రోజుల క్రితం 55 లక్షలతో మంజూరు చేయించాం.ఈరోడ్డు వేసేందుకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో ప్రస్తుతం టెండర్లు పూర్తి అయ్యాయి. నిరంజన్‌రెడ్డి కుమారుడు ఈరోడ్డు నిర్మాణం మరో 15 రోజులలో చేపట్టనున్నట్లు తెలిపారు.వవ్వేరు ఐరన్ విద్యుత్ స్తంభాలున్నాయి వాటిని మార్చమని అడిగారు త్వరలో మారుస్తామని చెప్పారు.అనంతరం వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి మాట్లాడుతు జగనన్న సురక్ష కార య క్రమం అద్బుతమని అన్నారు. గడగడపకు కార్య క్రమం ద్వారా ప్రజలను నేరుగా కలుసుకొనే అవకాశం ఏర్పడిందని అన్నారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నాలుగు సంవత్స రాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.సచి వాలయం నిర్మాణం చేశారు.ఆర్‌బికె భవనం ఏర్పాటు చేశారు.వవ్వేరు బుచ్చిరెడ్డిపాలెం రోడ్డు మంజూరు చేయించారు.ఇంకా అనేక సమస్యలు పరిష్కరించారు.ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార య్రక్రమంలో డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్,నగర్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తహసిల్దారు సుధీర్‌బాబు,ఎంపిపి మన్నెపల్లిశ్రీనివాసులు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికారు జనరెడ్డి, మండలపార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి.కౌన్సిలర్లు బెళ్ళం మల్లారెడ్డి, రాచూరు సత్యనారాయణ, ట్రాన్స్ ఏడి శ్రీనివాసులు, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,కంఠా అనంతమ్మ, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, కౌన్సిలర్లు బిట్రగుంట ప్రమీలమ్మ, కౌన్సిలర్ మోర్ల జయంతి, వైసిపి నాయకురాలు బట్టా ప్రవల్లిక,మోర్ల మురళీ, కౌన్సిలర్లు నాగరాజు, రహమత్,చీర్ల ప్రసాద్ యాదవ్,శివకుమార్‌రెడ్డి, సిఐ రామారావు,ఎస్ఐ వీరప్రతాప్,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## ఆవా వర్కర్ల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి




**కావలి, జులై 18 ప్రభాతవార్త** ఆశా వర్కర్ల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని సిఐటియు, ఆశా వర్కర్స్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. కావలి ఏరియా వైద్యశాల వద్ద మంగళవారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, మహిళా నేతలు టి.వసుంధరాదేవి, అన్నమ్మ, గాయత్రి, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, నాయకులు జి.మధు సూదన్‌రావు, పెంచలనరసింహంలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు నెల్లూరు డియంఅండ్‌హెచ్‌వో కార్యాలయం వద్ద నేడు జరుగుతున్న ఆశా వర్కర్ల ఆందోళనకు కావలి నుండి ఆశా వర్కర్లను వెళ్ళనీయకుండా అధికారులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల చర్యల్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆశా వర్కర్లను వెళ్లకుండా చేయడం జరిగిందని అధికారులు చెప్పడం దుర్మార్గమన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యల్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రకరకాల పనులు చెబుతూ ఆశా వర్కర్లపై పనిభారం పెంచారన్నారు. కేవలం పది వేల రూపాయలు వేతనం ఇస్తూ ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెంటర్లలో వుండి పనిచేయాలని ఆశా వర్కర్లపై వత్తిడి తెస్తున్నారన్నారు. ఇది చాలా అన్యాయమన్నారు. ఆశా వర్కర్లు కొత్త సెల్‌ఫోన్లు కొనుగోలు చేసుకొని పనిచేయాలని లేకుంటే ఉద్యోగాల నుండి తీసివేస్తామని అధికారులు బెదిరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆశా వర్కర్లు అనారోగ్యానికి గురైతే సెలవులు ఇవ్వడం లేదన్నారు. గర్భవతులకు, బాలింతలకు కూడా సెలవులు ఇవ్వకపోవడం అమానుషమన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి పది లక్షల రూపాయల గ్రూప్ ఇన్స్‌రెన్సు కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు కొత్త సెల్‌ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జగనన్న సురక్ష అద్భుతమైన కార్యక్రమం



**ఉదయగిరి జులై 18 ప్రబాతవార్త** ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామ పంచాయితీ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధానకార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి, ఉదయగిరి మం డల జడ్‌పిటిసి మోడి రామాజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో వీరు మాట్లాడుతు జగనన్న సురక్ష పథకం చాలా మంచి కార్యక్రమం ఇందులో 11 రకాల సర్టిపికేట్లు ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. 2024లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి తహసిల్దారు జగదీష్‌బాబు, ఇంచార్జి ఎంపిడిఒ మల్లికార్జున, వ్యవసాయాధికారులు, సచివాలయ సిబ్బంది, వాలింటరీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీతారామపురం మండల వైసిపిలో వర్గవిబేదాలు

**సీతారామపురం జులై 18 ప్రబాతవార్త** సీతారామపురం బిట్-2 సచివాలయం పరిదిలో ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడగడపకు మన ప్రభుత్వాన్ని నిర్వహించారు. అంతకు ముందు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అయితే జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. ప్రోట్‌కాల్ ప్రకారం ప్రజా ప్రతినిదులను, అధికారులను జగనన్న సురక్ష కార్య క్రమం సభాస్థలిపైకి పిలవాల్సి ఉండగా సీతారామపురం బిట్-2 పరిధిలోని ఒ వర్గానికి చెందిన కొందరు వైసిపి నాయకులు అత్యోత్సహం వలన ప్రోటాకాల్ పాటించకుండా వారి ఇష్టాను సారంగా ఇతరులను వేదిపైకి పిలవడంతో ఒక్కసారి ప్రజాప్రతినిధులు మద్య విబేదాలు భగ్గుమన్నాయి. ఇందులో ముఖ్యమంగా జగనన్న సురక్ష వంటి ప్రభుత్వ కార్యక్రమానికి తొలుత ప్రాధాన్యతగా సర్పంచ్ ఆద్వర్యంలో జరగాల్సి ఉండగా అటువంటి సర్పంచ్‌ని చివరిగా వేదికపై పిలిచి వెనుక వరసులో కూర్చోబెట్టడంతో సర్పంచ్ తీవ్ర అసహనానికి లోనైయ్యారు. అనంతరం ఈవిషయాన్ని మాజీ వైస్ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య సర్దిచెప్పి సర్పంచ్‌కి తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో వివాదం సర్దుమణిగినట్లు కనిపించినా వెంటనే ప్రస్తుత వైస్ ఎంపిపి నేలటూరు సారమ్మను ఆమె భర్త మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహాంలను వేదికపై పిలకుండా వారి కంటే తక్కువ స్థాయి కలిగిన వ్యక్తులను వేదికపై పిలవడంతో ఉదయగిరి సయన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఎదుటనే వైసిపి నేతల మద్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. వైసిపి దళితనేత వైస్ ఎంపిపి నేలటూరు సారమ్మకు ప్రభుత్వం కార్యక్రమాలలో ఇవ్వాలసిన గౌరవం ఇదేనా అంటు మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహాం అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమపై కావలనే ఇటువంటి అవమానం చేశారని వారు అధికారుల ఎదుటవాపోయారు. దీంతో వైసిపి వర్గవిబేదాలు తేటతెల్లమైయ్యాయి.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



**కొండాపురం, జులై 18 ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని కొండాపురం జెడ్పీటీసీ యల్లావుల వెంకట్రావు తెలిపారు. మంగళవారం మండలంలోని సాయిపేట సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం తహశీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అర్హత వుండి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చునన్నారు. అలాగే ఎప్పటి నుంచో పెండింగ్‌లో వున్న భూములను ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బ్రహ్మయ్య, సర్పంచ్ పాలకీర్తి కోటేశ్వరమ్మ, సాయిపేట బిట్ వన్ ఎంపిటిసి ఉన్నం గోవిందమ్మ, పిఆర్ ఎఇ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జిలాని, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు, పలు శాఖల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న లేఅవుట్‌లలో బోరు ఏర్పాటు



**వింజమూరు, జులై18ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని బుక్కా పురం పంచాయతీలో ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న లేఅవు ట్లలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా మంగళవారం రెండుచోట్ల బోర్లు వేయించారు. ఈ ఏర్పాట్లను స్థానిక సర్పంచ్ రసూల్, ఉపసర్పంచ్ కాటం రమణారెడ్డి , ఎంపిటిసి సభ్యులు ప్రసన్నలు పరిశీలించారు. త్వరలోనే జగనన్న లే అవుట్లలో ఇళ్ళనిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, ఎక్కులూరి వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు



**వింజమూరు, జులై18ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీకలతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకే అందజేస్తున్నారని సర్పంచ్ నల్లగొండ్ల సృజన పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు పరిధిలోని సచి వాలయం-1లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ ముఖ్యమంత్రి గా జగనన్న ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు . మహిళల ఆర్థిక ప్రగతికి పెద్దపీటవేశారన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివి ధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తదనుగుణంగా 50కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ ఫలాలను అందిస్తున్నా రన్నారు. జగన్న సురక్ష కార్యక్రమంలో 11రకాల సేవలను ఉచితంగా ప్రజలకిస్తూ మెరుగైన , నాణ్యమైన పరిష్కారం ప్రభుత్వ పాలనలో చూపుతున్నాడన్నారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో ప్రజలకు ఎదురయే సమస్యలను జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పరిష్కారం చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో 99శాతంకు పైగా అర్హులందరికీ పథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుగా ఆయా ప్రాంతాల వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఆప్రాంతాల్లో సందర్శించి కుల, ఆదాయ, వివాహ తదితర ధృవీకరణ పత్రాలను తీసుకొని అవసరమైన దరఖాస్తులను దగ్గరుండి పూర్తి చేస్తున్నా రన్నా రు. మండల స్థాయి అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి సచివాలయంలో క్యాంప్ నిర్వహించి అక్క డికక్కడే పథకాల సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఈకార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక సీనియర్ అధికారులను నియమించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారన్నారు. అనంతరం ధృవీకరణపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఓ రాజేష్‌బాబు, ఎంఇఓ మధుసూధన్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసరావ్, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృ ష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , ఉపసర్పంచ్ మిడ దాల జయలక్ష్మి , వార్డు సభ్యులు జి.రమణయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావ్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శిరాజ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహంలోని విద్యార్థులపై ప్రభుత్వం చిన్నచూపు



**వింజమూరు, జులై18ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఎబివిపి జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు ఎబివిపి నగరశాఖ ఆధ్వర్యంలో స్థానిక బిసికళాశాల వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులతో కళకళలాడాల్సిన వసతిగృహాలు ప్రస్తుత ప్రభుత్వ తీరుతో వెలవెలబోతున్నాయన్నారు. రాష్ట్రంలోని అనేక వసతిగృహాల్లో మౌళిక సదుపాయాలు లేవని , వసతులులేని అద్దె భవనాల్లో వసతిగృహాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈప్రభుత్వం విద్యార్థులను పొమ్మనలేక పొగబెట్టినట్లు ఉందన్నారు. విద్యార్థుల సంఖ్య ను తగ్గించి ప్రభుత్వ వసతిగృహాలను తీసివేసే ఆలోచనల్లో ప్రభుత్వం ఉందన్నారు. వసతిగృహాల్లో ఉండి అనేక మంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యనభ్యసించేవారన్నారు. నేడు విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మౌళికసదుపాయాలను కల్పించి శాశ్వతభవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల బాగ్ కన్వీనర్ మణికంఠ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ, నగర కార్యదర్శి విష్ణు, విద్యార్థి నాయకుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతిలో మధ్యాహ్నభోజనం వితరణ



**నెల్లూరుటౌన్, జులై18 ప్రభాతవార్త** రిటైర్ట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని స్థానిక విశ్వభారతి అంధుల పాఠశాలలో దివ్యాంగ చిన్నారులకు మధ్యాహ్నభోజనాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు నేడు చిన్నారులకు బోజన వినతర చేయటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషణ్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్‌వి.సుబ్బారెడ్డి, వివి.రాఘవన్, సభ్యులు గన్నయ్య, సుందరరావు, జిలానీబాషా, నారాయణరాజు, కృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పావురాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**ఉలవపాడు, జూలై18, ప్రభాతవార్త** సాధారణ తనిఖీలలో భాగంగా మంగళవారం మండలంలోని ఆత్మకూరు హెచ్‌పి పాఠశాలను ఎంఈఓ యం.వి.వి ప్రసాద్‌రావు సందర్శించారు. అక్కడ జరుగుతున్న విద్యాబోధనను పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్ధుల ప్రతిభను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రాగిజావను విద్యార్ధులు ఎంతో ఇష్టంగా తాగుతున్నారని ఆయన తెలిపారు. పాఠశాల గోడలపై ఏర్పాటు చేసిన పలు చిత్రాలు ఎంతో ఆకట్టుకున్నాయనా ఆయన కితాబు ఇచ్చారు.

## ఉదయగిరిని జిల్లాని చేయాలి



**ఉదయగిరి జులై 18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి లో ఉదయగిరి జిల్లా సాధన కమీటి సభ్యులు నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మోమొరాండం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అనాదిగా వివక్షతకు, వెనుకుబాటు తనానికి గురైనటువంటి ఉదయగిరి ప్రజలకు న్యాయం జరగాలంటే ఉదయగిరిని జిల్లా చేయాలని వివరించారు. తద్వారా త్రాగుసాగునీరు విద్యా వైద్యం ఉపాదీ, రోడ్డు సౌకర్య తదితర సమస్యలన్నింటికి పరిష్కారం జిల్లా ఏర్పడడంతోనే సాధ్యమని తెలిపారు. ఈనేపద్యంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి స్పందిస్తు తప్పకుండా ఈవిషయాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళతానని ఉదయగిరి జిల్లా ఆవశ్యకతను తెలియజేస్తానని తెలిపారు. తాను ఎమ్మెల్యే అయిన తరువాత అసెంబ్లీలో కూడా జిల్లా ఏర్పాటుకు పోరాడతానని హామి ఇచ్చారు. ఈకార్య క్రమంలో ఉదయగిరి సాధన కమీటి అద్యక్షులు డాక్టర్ వేణుగోపాల్, ప్రధానకార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్, ఉపాధ్యాక్షులు గాజులపల్లి రామిరెడ్డి, కార్యదర్శి షేక్ ఖాదర్‌భాషా, వికె దాదా, నెల్లూరు జిల్లా కో ఆప్షన్ సభ్యులు గాజులతాజుద్దీన్, నెల్లూరు జిల్లా పార్లమెంటరీ జనరల్ సెక్రటరీ గోవుల వెంగలరెడ్డి, మాజీ సర్పంచ్‌లు అంబటి సుబ్బారెడ్డి, బాలిబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు చిలకల మాలకొండారెడ్డి, శేషారెడ్డి, గంగాదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ సివిల్‌కోడ్ పై అవగాహన సదస్సు



**నెల్లూరుటౌన్ జులై18 ప్రభాతవార్త** ఎన్‌డిఎన్ నేషనల్‌లీగ్ పార్టీ రాష్ట్ర అద్యక్షులు సయ్యద్ సమీహుస్సేన్ ఆధ్వర్యంలో నెల్లూరునగరంలోని టౌన్‌హాల్‌లో యూనిఫామ్ సివిల్‌కోడ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యూనిఫాం సివిల్ కోడ్ వలన కులాలు, మతాలు మద్య చిచ్చుపెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. భారతదేశం లౌకికవాద దేశమని, ఎవ్వరెవ్వరి మతాలకు వారి వారి ఆచారాలు, కట్టుబాట్లు ఉన్నాయన్నారు. అయితే ఈ యూనిఫాం సివిల్ కోడ్ వలన అంతరాలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల ప్రజలు అర్థం చేసుకుని యూనిఫాం సివిల్‌కోడ్‌ను వ్యతిరేఖించాలని పిలుపునిచ్చారు. దేశంలోని అన్నీ రాజకీయ పార్టీలు ఈ విషయంలో తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరాజ్, అజీజ్, షాన్వాస్, హాఫీజ్, ఇమ్రాన్, అమ్మానుల్లా, ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యం



**కావలి, జులై 18 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. ప్రధానమంత్రి మోడీ తొమ్మిదేళ్ళ పాలన పూర్తయిన సందర్భంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని గాయత్రినగర్‌లో మంగవారం గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్రమోడీ చేసిన సంక్షేమం, సేవ, సుపరిపాలనపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న కేంద్ర పథకాలను వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి నియోజకవర్గ మాజీ అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిశెట్టి నరేంద్ర, బిజెపి లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్ పాతపాటి రమణారెడ్డి, బిజెవైయం ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు కామినేని ఉదయలక్ష్మి, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతిస్వామి, ప్రధాన కార్యదర్శి ముంగమూరు వెంకటరెడ్డి, ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు జలదంకి విజయకుమార్, ఎస్సీ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుమారుడి రౌడీయిజం అరికట్టాలి..!



**తోటపల్లిగూడూరు, జూలై 18, ప్రభాతవార్త** మండలంలోని చింతోపు దళితవాడకు చెందిన నెట్రంబాక గోపిపూరి మహేంద్ర గత ఆదివారం మోటారు బైక్‌పై వస్తుండగా అదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ వైకాపా నేత లేబూరు మల్లిఖార్జున కుమారుడు బాలాజీ చింతోపు వద్ద కారుతో ఢీకొట్టి హత్యాయత్నానికి పాల్పడటంతో గాయపడిన వారు ప్రాణాపాయ స్థితిలో నెల్లూరులోని నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ఆందోళకరంగా ఉండటంతో బాధిత కుటుంబాలు మంగళవారం పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించి తమ బాధను వ్యక్తం చేశారు. సర్పంచ్ కుమారుడు బాలాజీ మొదటి నుంచి రౌడీయిజంగా చలాయిస్తున్నాడని అతని ఆగడాలు ఎక్కువయ్యాయని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అండదండలతో అధికార దర్పంతో ప్రవర్తిస్తూ సర్పంచ్ కుమారుడు బాలాజీ అనేక కేసులలో ముద్దాయిగా ఉన్నాడని గుర్తు చేశారు. ఆదివారం రాత్రి జరిగిన సంఘటనపై తోటపల్లి గూడూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి ఎస్సై అతనిని విచారించకుండానే రాజకీయ సిఫార్సులతో వదిలిపెట్టాడని కుటుంబీకులు ఆరోపించారు. తాము కూలి నాలి చేసుకుని జీవించే వారమని తమ పిల్లలను హత్య చేసేందుకు ప్రయత్నించిన బాలాజీపై పోలీసులు స్పందించడం లేదని ఆరోపించారు. సర్పంచ్ కుమారుడు ఆగడాలను అరికట్టి అతనిపై రౌడీషీట్ తెరిచి కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాల వారు జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వైద్యశాలలో చికిత్స పొందుతున్న గోపి మహేంద్రను పరామర్శించారు. పోలీసులు ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. మొత్తం మీద ఈ హత్యాయత్నం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

## గొప్ప విద్యావేత్త సుందరరామిరెడ్డి



కలువాయి జులై 18 ప్రభాతవార్త విద్యావ్యవస్థలో 30 సంవత్సరాలు పైగా ఎనలేని సేవలు అందించి కవిగా, గొప్ప విద్యావేతగా సేవలు అందించిన మహోన్న వ్యక్తి సడ్డా సుందరరామిరెడ్డి అని తెలుగురాయపురం సర్పంచ్ వద్దిబోయిన రమణమ్మ తెలిపారు. మంగళవారం సుందరరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఎంపిపిఎస్‌స్కూల్ నందు విద్యార్థులకు 70 మందికి పైగా ప్లేట్లు వాటర్‌బాటిల్స్ నోట్‌బుక్స్ తదితర విద్యా సామాగ్రినిపాఠశాల ప్రధానోపాధ్యాయులు, జివి మురళీకృష్ణా ఆద్వర్యంలో అందజేశారు. అదే విధంగా కలువాయిలోనివృద్దుల ఆశ్రమం నందు కార్యక్రమాన్ని పురస్కరించుకొని బోజన వసతి అందజే శారు. విద్యాధికారి బాలకృష్ణారెడ్డి, ఎంపిటిసి వద్దిబోయిన ప్రభావతమ్మ పేరెంట్స్ కమీటి చైర్మన్ జి చెంచురత్నం, వాసవిక్లబ్ మండల అద్యక్షులు సోమిశెట్టి మహేష్, సెక్రటరీ సోమిశెట్టి చంద్రశేఖర్, రీజనల్ చైర్‌పర్సన్‌పువ్వాడి కృష్ణాయ్య, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వినోద్ , చెంచు కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని చైర్‌పర్సన్‌కి వినతి



**బుచ్చి జులై 18 ప్రభాతవార్త** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మకు సమస్యలు పరిష్కరించమంటు బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీ వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. వవ్వేరు గ్రామంలో కొన్ని సిమెంట్‌రోడ్లు కావాలని వారు ఆమెను కోరారు. అందుకు ఆమె సానుకూలకంగా స్పందించారు. ఈకార్య క్రమంలో వారి వెంట నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు ఉన్నారు.

## బోగోలులో జగనన్న సురక్ష



**బిట్రగుంట,జులై 18 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్ 3 సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మండల గృ శ్రహ సారథుల కన్వీనర్ కర్తం సురేంద్రరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, బోగోలు ఉపసర్పంచ్ మునగాల జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొని లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. అలాగే జక్కే పల్లిగూడూరులోని గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, జెపిగూడూరు, ఎస్‌జివి కండ్రిక సర్పంచ్‌లు బండ్ల సురేష్, ఉప్పాల మాచర్లలు పాల్గొని లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు.

## రాజువారిచింతలపాలెం మసీదు అభివృద్ధికి కృషి



**కావలి రూరల్, జులై 18 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాళెం గ్రామంలోని మసీదు, మౌళిక వసతులకు తమ వంతు కృషి చేస్తామని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ సయ్యద్ దస్తగిరి బాషా, కావలి మాజీ కౌన్సిలర్ పఠాన్ నవాజ్‌ఖాన్‌లు తెలిపారు. రాజువారిచింతలపాళెంలోని ముస్లిం సోదరులతో సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడి సమస్యలను ముస్లిం సోదరులు వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ దస్తగిరిబాషా మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు సహకారంతో ఇక్కడి మసీదుకు, మౌళిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం సయ్యద్ దస్తగిరిబాషా, పఠాన్ నవాజ్‌ఖాన్‌లను ముస్లిం సోదరులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు వారిచింతలపాళెం ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గోవిందు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మాలేపాటి



**కావలి రూరల్, జులై 18 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికారక సమితి సభ్యులు సోమయ్యగారి రమణ తండ్రి గోవిందు ఇటీవల అనారోగ్యానికి గురవడంతో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంట పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంట కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు చెంచంగారి శ్రీనివాసులు,వాయిల శీనుబాబు, మోర్ల సురేష్‌గౌడ్, వాయిల కనకయ్య, ఆవుల యాకోబు, సోమయ్యగారి శీను, మావిళ్ళ బాబు, తదితరులు వున్నారు.

## రాజకీయ మనుగడ కోసమే ఆరోపణలు



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** పాటూరు గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేస్తుంటే దానిని చూసి ఓర్వలేక రాజకీయ మనుగడ కోసమే తెలుగుదేశం వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారని పాటూరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, నేతలు ఘాటుగా విమర్శించారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్‌గా బైనా శ్రీదేవి గెలిచారన్నారు. అప్పటి నుంచి పంచాయతీ అభివృద్ధి సమస్యల పరిష్కార విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు రాజకీయ దురుద్దేశంతో కుల ప్రస్థావన కూడా తీసుకుని వచ్చి ఫిర్యాదు చేయడం ఎంతవరకు సబబన్నారు. వారు చెప్పిన కులానికి సంబంధించిన వారు ఈ గ్రామంలో వలంటీర్లుగా 11 మంది పనిచేస్తున్నారన్నారు. అదేవిధంగా పాటూరు పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేయలేదని ఈ వారునడ సభ్యులు ఆరోపిస్తున్నారని, అవసరమైతే వచ్చి వారు రికార్డులు పరిశీలించుకోవాలన్నారు. కేవలం తమ ఉనికిని కాపాడుకునేందకే ఈ టీడీపీ వార్డు సభ్యులు విమర్శిస్తున్నారే తప్ప మరొకటి లేదన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు నెలకొని ఉంటే అవి పంచాయతీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలే తప్ప జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసే ఎలా అని ప్రశ్నించారు. వారి రాజకీయ మనుగడ కోసం కుల ప్రస్థావన తీసుకువచ్చి సంఘర్షణ చేయాలని అనుకుంటే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా వారు ఆరోపణలు మానుకుని పంచాయతీ అభివృద్ధికి సహకరించాలే తప్ప ఇటువంటి కుల ప్రస్థావన తేకూడదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుబ్బరాయుడు, శివాణి, శ్రీనివాసులు, శివ, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, సచివాలయ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, బైనా సురేంద్ర, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు సహకరించాలి




**పాటూరు(కోవూరు) జూలై 18 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తయారు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, ఇందుకు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పూర్తిగా సహకరించాలని గ్రామ సర్పంచ్ శ్రీదేవి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి వార్డు సభ్యులు, ప్రజలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యులు గ్రామంలో చేపలగుంటకు వేలంపాట నిర్వహించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో మంచి సమస్య ఉందని, వాటిపై దృష్టి పెట్టాలన్నారు. గిరిజన కాలనీల్లో పలు ప్రాంతాల్లో వీధి లైట్లు వెలగడం లేదని వాటిపై చొరవ తీసుకోవాలని వార్డు సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, వార్డు సభ్యులు ఉన్నారు.

## చంద్రబాబుని సీఎం చేసేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలు



**నెల్లూరు జూలై 18, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 17, 18 డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో బూత్‌స్థాయి నుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. రూరల్ నియోజకవర్గంలో ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాము కార్యకర్తలు,నాయకులకు అండగా ఉంటామని హామీఇచ్చారు.ఆ డివిజన్లనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళి ఎంఇఓకు ఘన సన్మానం




**మర్రిపాడు, జులై18ప్రభాతవార్త:** మర్రిపాడు మండల విద్యాశాఖాధికారిగా పనిచేసి బదిలీపై వెళ్ళిన మాలకొండలరావును మర్రిపాడు మండలంలోని ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఆఫీసు సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖాధికారి -1 నజీర్‌బాషా మాట్లాడుతూ మాలకొండలరావ్ ఎంతో నిబద్ధతతో , అంకితభావంతో , ఉన్నత వ్యక్తిత్వంతో మర్రిపాడు మండలంలో అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు.

ఎంఇఒగా వారు చేసిన సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖాధికారి -2ధనలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయుల మనసుల్లో ఇంతటి అభిమానాన్ని సంపాదించుకోవడం సా మాన్యమైన విషయం కాదని అది మాలకొండరావుకే దక్కిందన్నారు. అనంతరం మ ండలంలోని ఉపాధ్యా యులు , సిఆర్‌పిలు, ఆఫీస్ సిబ్బంది వారిని ఘనంగా సత్కరించారు.

ఈకార్యక్రమంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ హనుమంతరావ్, నంద వరం మోడల్‌స్కూల్ ప్రిన్స్‌పాల్ శ్రీనివాసులు, పొంగూరు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్ర హ్మణ్యం, చిలకపాడు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కంపసముద్రం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మర్రిపాడు ఉన్నతపాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ వెంకటేశ్వర్లు, మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పి మిత్రులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనూరాధ



**నెల్లూరు జూలై 18, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కో టంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ మంగళవారం రూర ల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూ ర్వ కంగా కలిశారు. అనంతరం కోటంరెడ్డి శ్రీధర్‌రె డ్డిని శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని సత్కరించారు. ఈ సన్మానంలో పలువురు టీడీపీ మహిళా నేతలు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సిఎం చేసుకుందాం



**సీతారామపురం జులై 18 ప్రభాతవార్త** సీతారామపురం బిట్-2 సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష గడగడపకు మనప్రభుత్వం కార్యక్రమాలనుఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు నిత్యం ఉపయోగపడేటువంటి 11 రకాల సేవలు సచివాలయాల ద్వారాఉచితంగా అందుతున్నాయని ఈ అవకాశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.వైసిపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు పెట్టలేదని రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప ్పటికి సంక్షేమపథకాలన్ని అమలు చేస్తున్న ఏకైక గొప్ప ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వమని అన్నారు.కరోనా సమయంలో అన్ని రాష్ట్రాలు పరిపాలనపై చేతులు ఎత్తివేస్తే జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటు కరోనా నియంత్రణలో కృషి చేశారని అన్నారు. నిత్యం ప్రజలకోసం తపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో లక్షల రూపాయాల మేర ప్రభుత్వం నుండి లబ్దిపొందిన కుటుంబాలు ఉన్నాయని అన్నారు.సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా వైసిపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ఈకార ్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, మం డల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి నేలటూరు సారమ్మ, జడ్‌పి కో అప్షన్ మెంబర్ గాజుల తాజాద్దీన్,మాజీ వైస్ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య,మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహాం,సర్పంచ్ పడ మటి కంఠి బాగ్యమ్మ,ఎంపిటిసి వెంకటసుబ్బమ్మ, పిఆర్‌డిఇ సుబ్బారెడ్డి,ఎంపిడిఒ రంగసుబ్బరా యు డు,ఎంఇఒ మస్తాన్‌వలి, తహసిల్దారు షాజియాబేగం, నాయకులు గుండ్లపల్లి తిరిపాల్, బక్కా కొండ య్య,చిడతల ఓబులేసు, జైపాల్, గ్రామస్తులు పాల్గోన్నారు.

## బదిలీ అయిన ఎంఇవోకు ఘనసత్కారం



**బిట్రగుంట, జులై 18 ప్రభాతవార్త** బోగోలు మండల విద్యాశాఖాధికారిగా జయంతిబాబు దీర్ఘకాలికంగా పనిచేసి గుంటూరు జిల్లా తెనాలికి బదిలీ అయిన సందర్భంగా మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా ఆయనను సత్కరించారు. దీర్ఘకాలికంగా మండలంలో విద్యారంగానికి విశేష కృషి చేశారని వివాదరహితుడుగా పేరు తెచ్చుకున్నారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన,ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, ఎంఇవో 1 నరసింహారావు, ఎంఇవో 2 జయమ్మ, దగదర్తి, జలదంకి ఎంఇవోలతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు ఎంఇవో దంపతులను సత్కరించారు.

## మత్తు పదార్దాల్ని వెంటనే నిషేధించాలి




**కావలి, జులై 18 ప్రభాతవార్త** మద్యం, మత్తు పదార్దాలను వెంటనే నిషేధించి యువతను ఆదుకోవాలని ఐద్వా పోరు యాత్ర నేతలు డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న హింస, మత్తు పదార్దాలను నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనా వైఖరిని నిరసిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో బయలుదేరిన ఐద్వా పోరు యాత్ర జాతా మంగళవారం కావలికి చేరుకుంది. కావలి పట్టణ ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో ఈ యాత్రకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమారి, మస్తాన్‌బి, మహిళా నేత కత్తి పద్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి రెహనాబేగం, యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు శ్రీదేవి, మహిళలు వసుంధర, అనిత, జ్యోతి, ఆదిలక్ష్మి, గద్దె రాగమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ, జిల్లాల్లో రోజురోజుకు చిన్నారులు, మహిళలపై విపరీతంగా హింస కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయన్నారు. మహిళల పట్ల నిర్లక్ష్య దోరణిలో వున్నారన్నారు. దీంతో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నాయకత్వంలో మహిళల పోరు యాత్రకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ నెల 16వ తేదిన నెల్లూరు నుండి బయలుదేరిన ఈ జీపు జాతా నేడు కావలికి రావడం జరిగిందన్నారు. యువత మద్యం, మత్తు పదార్దాలకు బానిసలై భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారన్నారు. అంతేకాకుండా నైతిక విలువలు కోల్పోయి వావివరసలు మరిచి అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. నెల్లూరు జిల్లాలో స్నేహం పేరుతో మహిళపై అత్యాచారం, భవన నిర్మాణ కార్మికురాలికి ఆరోగ్యం బాగా లేకపోతే సహాయంగా వచ్చిన చెల్లెల్ని ఆటోలో తీసుకెళ్లి అత్యాచారం చేశారన్నారు. ఇందుపూరుపేట చర్చిలో మహిళపై పాస్టర్ అత్యాచారం, తూర్పుచెన్నంపల్లిలో ఆశా వర్కర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. మైనర్ బాలికపై, చిన్నారులపై కార్పొరేట్ పాఠశాలలో గురువులే లైంగికంగా వేధిస్తూ అత్యాచారాలు చేస్తున్నారన్నారు. బుజిబుజినెల్లూరులో 9వ తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారం, యాసిడ్ దాడి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంఘటనలు వున్నాయని తెలిపారు. వీటన్నంటికి ప్రధాన కారణం మద్యం, మత్తుపదార్దాలు,అశ్లీల చిత్రాలు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేముందు జగన్మోహన్‌రెడ్డి నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకువస్తానని, బెల్టుషాపులను రద్దు చేస్తామని, మద్యం షాపులను క్రమబద్దీకరిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. అయితే జగన్ నాలుగేళ్ల పాలన కావస్తున్నా మద్యం చేసిన వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. మద్యం షాపులను, మద్యం ధరలు పెంచి మహిళల మానప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. కల్తీ మద్యం తాగి చిన్న వయసులోనే భర్త చనిపోతే ఆ కుటుంబ నిర్వహణ కోసం ఆ మహిళ సమాజంలో ఎన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి మద్య నిషేధంపై చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నేత పసుపులేటి పెంచలయ్య, సిపియం, సిఐటియు నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# సీసీఆర్‌సీ కార్డులను కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త:** కౌలు రైతులకు సంబంధించి మండల వ్యవసాయ శాఖ ద్వారా అందించే సీసీఆర్‌సీ కార్డులను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం కోవూరు వ్యవసాయ శాఖ సబ్‌డివిజన్ పరిధిలోని వీఏవోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేసే రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డులను పొందాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టాలు సంబవిస్తే ఈ కార్డు ఉంటేనే వారికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా వారు ఈ కార్డులను పొందాలన్నారు. అదేవిధంగా ఈ క్రాప్ పంట నమోదుకు వ్యవసాయం సాగు చేసే రైతులు పూర్తిస్థాయిలో వ్యవసాయ సహాయకులకు సహకరించాలన్నారు. దీంతో పాటు ఈకేవైసీ కూడా రైతులు చేసుకుంటే వారికి అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు.మండలంలో 1050 మంది కౌలు రైతులు ఉండగా ఇప్పటివరకు 415 మంది రైతులకు ఈ సీసీఆర్‌సీ కార్డులను అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి ఈ వారంలోగా అందించేలా వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ పలు విషయాలపై వ్యవసాయ సహాయకులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై సెబ్ దాడులు

### - రెండు ట్రాక్టర్లు సీజ్, రూ.20 వేలు జరిమానా

**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం వెంకటేశ్వరపురం, తదితర ప్రాంతాల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లపై స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ సీఐ నరహరి ఆధ్వర్యంలో దాడులు చేసి సీజ్ చేశారు. సీజ్ చేసి రెండు ట్రాక్టర్లపై ఒక్కొక్క ట్రాక్టర్‌కు 10 వేల రూపాయలను అపరాధరుసుముగా విధించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

## నాడు-నేడు పనులు మరింత వేగవంతం



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** జిల్లాలో నాడు-నేడు పనులు మరింత వేగవంతం అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్వశిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రావణ్‌కుమార్ అన్నారు. కోవూరులోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో నాబార్డులో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా నాడు-నేడులో టెన్ కాంపోనెంట్స్‌పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పాటు పనులు వేగవంతం కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో నాబార్డు ద్వారా 33 పాంశాలల్లో పనులు ప్రారంభం కాగా 20 పాఠశాలల్లో పూర్తికావడం జరిగిందని, మిగిలిన 13 పాఠశాలల్లో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జిల్లాలో నాడు-నేడు పథకం కింద 22 జూనియర్ కళాశాలల్లో 13.44 కోట్ల వ్యయంతో పనులు సాగుతున్నాయన్నారు. ఈ పనులు కూడా జులై నెలాఖరులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## దువ్వూరు రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్



**సంగం జులై 18 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ రాములు, ఎస్ఐ నాగార్జునరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇనస్పెక్టర్ రాములు మాట్లాడుతు మోటార్‌సైకిల్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమనిబంధనలు పాటించాలని చెప్పారు. ఒవర్‌స్పీడు చాలా ప్రమాదం అని హెచ్చరించారు.

## దేశంలోనే వినూత్న కార్యక్రమం జగనన్న సురక్ష



**ఆత్మకూరు, జులై18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసి ముఖ్యమంత్రి పేదరికాన్ని దూరం చేస్తున్నారని ఇలాంటి సంక్షేమ పాలన అందజేస్తున్న మన ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న తెలుగుదేశంపార్టీని ప్రజలంతా కలసి దూరం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎసిఎస్ఆర్ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికేట్లు అందజేశారు. నాడునేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తుంటే డబ్బులు వృథా చేస్తున్నారంటూ విమర్శలు చేశారని , ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెడితే మాతృభాషకు అడ్డం చెబుతున్నారంటూ మాట్లాడారని, వైజాగ్‌ను రాజధానిగా ప్రకటిద్దామంటే నాలుగు సంవత్సరాల పాటు కోర్టులో నానబెట్టారని , వాలంటీర్లపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు 1.50రూపాయల రుణాలను ఎమ్మెల్యే అంద జేసి ఇళ్ళ నిర్మాణాలను త్వరగా పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరంవెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్ధార్, మాజీ జడ్పీటిసి సభ్యులు డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్ పంపిణీ



**ఆత్మకూరు, జులై18 ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎసిఎస్ఆర్ కాలనీకి చెందిన యువత తమకు క్రికెట్ కిట్ కావాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని కోరడంతో స్పందించిన ఆయన యువతకు క్రికెట్ కిట్ లను మంగళవారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి అందజేశారు. యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తమ క్యాంప్ కార్యాలయానికి యువతను పిలిచి రెండు క్రికెట్ కిట్‌లను అందజేసి ప్రోత్సహించారు. తాము కోరిన వెంటనే క్రికెట్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్‌రెడ్డికి యువకులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిక్షాటన చేస్తున్న మల్లికను గుర్తించిన ఐసీపిఎస్ అధికారులు



**నెల్లూరుటౌన్, జులై18 ప్రభాతవార్త** నగరంలోని స్థానిక దార్గమిట్ట ఎంజిమాల్ వద్ద బిక్షాటన చేస్తున్న వివాహితను తగచర్ల మల్లికరగా ఐసిపిఎస్ అధికారులు మంగళవారం గుర్తించారు. నగరంలోని స్థానిక మూడవమైలు ప్రాంతానికి చెందిన తెగచర్ల శ్రీనివాసులు బార్య మల్లిక గతంలో ప్రేమ వివాహహం చేసుకోగా వారికి ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. గత కొద్దిరోజులుగా భర్త శ్రీనివాసులు మద్యం సేవించి భార్య మల్లికను వేదిస్తుండటంతో ఏం చెయ్యాల్లో తెలియక ఆమే తన చిన్నారుతలో ఇంటి నుండి భయటకి వచ్చి ఎంజిమాల్ వద్ద భికాటన చేస్తుంది. దీనిని గమనించిన అధికారులు ఆమెతో మాట్లాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.హేనాసుజన్ ముందు హాజరుపరిచి బాల సదన్‌లో చేర్పించటం జరిగిందని అధికారులుతెలిపారు.

## నార్త్‌రాజుపాలెంగ్రామంలో 'జగనన్న సురక్ష ' కార్యక్రమం



**కొడవలూరు జూలై ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశం మని అంతేకాక అయనకు సచివాలయం వ్యవస్థ , వాలంటీర్ల వ్యవస్థ రెండూ రెండు కళ్ళు అని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలియజేశారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెం బిట్-1, బిట్-2 గ్రామ సచివాలయ పరిదిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల అధికారులు, గ్రామ కార్యదర్శి మరియు సచివాలయం సిబ్బంది జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో అయన సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు, వాటి కారణాలను పరిశీలించి వాటికి సంబంధించిన సర్టిఫికేట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు అధికారులు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకునే భాగంలో "జగనన్న సురక్ష కార్యక్రమం" ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీలకు అతీతంగా పేద, బడుగు బలహీన ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని పెర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం మని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీవో సుస్మితరెడ్డి. తహసీల్దారు రమాదేవి, ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంపిపి గాలిజ్యోతి, ఎస్సై జి.సుబ్బారావు, డిటి మల్లి కార్జున్, గ్రామ కార్యదర్శి జాలయ్య, విఆర్ఓ దుర్గా ప్రసాద్, వైసీపీ మండల సచివాలయం కన్వీనరు శ్రీనివాసులురెడ్డి, గ్రామ సర్పంచ్ బచ్చు సుప్రియ, మండల నాయకులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో జనంకోసం జనసేన కార్యక్రమం



**నెల్లూరు, జులై18 ప్రభాతవార్త-విద్య** మంగళవారం నగరంలోని స్థానిక 48వ డివిజన్ కుక్కలగుంట, రాజేంద్ర నగర్ ప్రాంతాల్లో జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు జనం కోసం జసనేన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతోమాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడతు స్థానికంగా ఈ ప్రాంతలో అనేక సమస్యలు ఉంటే ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవటం విచారకరమన్నారు. సమస్యలపై నాయకులు మాట్లాడకుండా తమ అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వాఖ్యలు చేయటం సిగ్గుచేటన్నారు. వైకాపా ప్రభుత్వంలో అన్నీ వర్గాల ప్రజలు, నానా ఇబ్బందులు పడుతున్నారని, దీనిని నివారించే సత్తా తమ పార్టీకే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీని అఖండ మోజారిటీతో గెలిపించి పవన్ కళ్యాణ్‌న ముఖ్యమంత్రిని చేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలియా, సురేష్, సాయి, మెహన్, సుభాని, పవన్, రేవంత్, సౌమ్య, మళ్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందుపూరులో గడపగడపకు మన ప్రభుత్వం



**అల్లూరు, జులై 18 ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అల్లూరు మండల పరిధిలోని ఇందుపూరు పంచాయతీ దళితవాడలో మంగళవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాల బుక్‌లెట్‌ని అందజేసి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని తెలిపారు. ఇన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదని తెలిపారు. వచ్చే ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, సర్పంచ్ రెహనాబేగం, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, కోడూరు సాధక్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, కరీముల్లాషా ఖాదర్, మేడా కృష్ణారెడ్డి, మునిరాజా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దండాలు... దండాలు....కలువాయమ్మ



**కలువాయి జులై 18 ప్రభాతవార్త** దండాలు.... దండాలు....కలువాయమ్మ .....మమ్మల్ని దయచూడు మా తల్లి అంటు భక్తి పారవశ్యంతో భక్తులుఅమ్మవారిని వేడుకుంటు మొక్కులు తీర్చుకున్నారు. కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు మొక్కులు తీర్చుకుంటు విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూలతో పెద్దఎత్తున గుడి ఆవరణంలో విశేష అలంకరణ నిర్వహించారు. గల్ఫ్ ముదిరాజ్ సంగం ఎన్ఆర్ఐ అద్యక్షులు కోడి నారాయణ ముదిరాజ్ రత్నమ్మ దంపతుల ఆద్వర్యంలో వారి ఇంటి నుండి అమ్మవారికి సాంప్రదాయ బద్దంగా సారె కార్యక్రమాన్ని అందించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేషపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అద్యక్షులు ,ముదిరాజ్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ కొర్నా నారాయణ ముదిరాజ్, రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు ముగరాల సురేష్ ముదిరాజ్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

## అటవీ ప్రాంతంలో తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**సైదాపురం జులై 18 ప్రభాతవార్త** మండలంలో ఎవ్వరైనా అటవీప్రాంతంలో అక్రమంగా తెల్లరాయి, మట్టితవ్వకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు ఫారెస్టు రేంజర్ ఎస్ మాలాద్రి హెచ్చరించారు. మండల పరిధిలోని సైదాపురం చాగణం, తోకలపూడిగ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మండలంలో ఎవ్వరైనా అటవీ ప్రాంతంలో ప్రవేశించి తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట ఫారెస్టు సిబ్బంది రవిశేఖర్, అలీనయ్య, గిరిజా, తదితరులున్నారు.

## పండుగ వాతావరణంలా జగనన్న సురక్ష



**కోవూరు జూలై 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు వారి ముంగిటికే అందాలనే ఉద్దేశంతోనే సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కొనియాడారు. కోవూరు పంచాయతీలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇటీవల ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేలు వారి దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన మదిలో నుంచి వెలువడిన నూతన కార్యక్రమమే జగనన్న సురక్ష పథకం అన్నారు. వివిధ రకాల సర్టిఫికేట్ల కోసం కార్యాలయాల చుట్టూ లబ్దిదారులు తిరుగు తున్నారని, దీనిని రూపుమాపేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన 11 రకాల ధృవీకరణ పత్రాలు ఉచితంగా వారికి అందజేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి అనేక విప్లవత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత విద్యుత్ ఇస్తానంటే ఆ తీగలపై బట్టలు ఆరేసుకుంటారే తప్ప విద్యుత్ ఉండదని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు చెప్పారన్నారు. అయితే ఉచిత విద్యుత్ ఇస్తూ నాణ్యమైన పరిపాలనను ముఖ్యమంత్రి కొనసాగిస్తున్నారన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ కరోనా సమయంలో వారు చేసిన సేవలు నిరుపమానమన్నారు. గతంలో పింఛన్ల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పడిగాపులు కాసేవారన్నారు. అటువంటి శ్రమ లేకుండా వేకువజామునే వారింటికే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే వలంటీర్లను జనసేన నేత పవన్ కళ్యాణ్ విమర్శించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆయన వలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు, దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ ఎన్ని వేషాలు వేసినా ఈ రాష్ట్రానికి మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి పీఠం ఎక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలతలు ప్రసంగించారు. అనంతరం 11 రకాల ధృవీకరణ పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఉపసర్పంచ్ , ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, జుబేర్ బాషా, నేతలు అనూప్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## మదరసాల అనుమతులు తక్షణం రెన్యువల్ చేయ్యాలి



**నెల్లూరు, జులై18 ప్రభాతవార్త-విద్య** ముస్లీంలకు ఎంతో పవిత్రంగా బావించే మదరసాల అనుమతులు తక్షణం రెన్యువల్ చేయ్యాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిణిని గంగాభవాని, సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉషారాణిలను మంగళవారం వారి వారి కార్యాలయల్లో కలిసి విన్నవించారు. ఈసందర్భంగా గనుకుల మాట్లాడుతు ముస్లీం విద్యార్థులకు చిన్నతనం నుండే అరబిక్‌ను బోధిస్తూ వారిని సన్మార్గం లో నడిపించే మదరసాలను నిర్వీర్యం చేసే దిశగా వైకాపా వ్యవహరిస్తుందన్నారు. మదరసాల అనుమతులు రెన్యువల్ చేయకపోవటం, అందులో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్నా బోజన పథకాన్ని నిలిపివేయటం ఇందుకు ప్రతక్ష్యనిదర్శనమన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన మదరసాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. అధికారులు కూడా తక్షణం స్పందించి వారికి అనుమతులు రెన్యువల్ చేసి మధ్యాహ్నా బోజన వసతిని కల్పించాలని కోరారు. లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళణ బాట పడతా మని హెచ్చరించారు. మదరసాల నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కలువాయిలో జగనన్న సురక్ష



**కలువాయి జులై 18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయిలో మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం జగనన్న సురక్షకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యమ్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు వారికి అవసరమైన 11 రకాల సర్టిఫికేట్లను కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమం ద్వారా లబ్దిదారులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథాలు అర్హులైన అందరికి అందే దిశగా ముందడుగు వేస్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్నినిర్వహించడం జరిగిందని అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తహసిల్దారు జి.స్వర్ణ, ఎంపిడిఒ నారాయణ, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, ఎంఇఒ వన్ బాలకృష్ణారెడ్డి, ఎంఇఒ-2 శేషగిరిరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలీమ్మ, ఏఒ వాసు, సచివాలయం-2 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సచివాలయ సిబ్బంది, వైసిపినాయకులు పాల్గోన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు సర్టిఫికేట్లు అందజేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి




**కావలి, జులై 18 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ఎంతో ప్రతిష్టాకరంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని జనతాపేట 29,32 వార్డులకు సంబంధించి 22వ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను సందర్శించారు. 29,32 వార్డులకు సంబంధించి అర్హులైన లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ వి.కె.శీనానాయక్, కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పొనుగోటి అనూరాధ, కనపర్తి రాజశేఖర్, ప్రభాకర్, పెనుమల్లి అశోక్, గుర్రం వెంకటేశ్వర్లు, నాగాచారి, కృష్ణారెడ్డి, మండలి కృష్ణారావు, దస్తగిరి బాషా, శారద, వైసిపి నాయకులు, కార్యకర్తలు, టు టౌన్ సిఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే, ఆర్డీవో, కమిషనర్‌లను 29వ వార్డు ఇన్‌చార్జ్ పెనుమల్లి అశోక్ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## బృందావనంలో జరిగిన చోరీని ఛేదించి ఆదుకోండి

**కావలి, జులై 18 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రముఖ వస్త్ర వ్యాపారి, వైసిపి నేత చెక్కా సూరి నివాసంలో జరిగిన భారీ చోరీ మూడు నెలలపైబడింది. దీంతో చెక్కా సూరి, ఆయన సతీమణి శాంతి దంపతులు నెల్లూరుకు వెళ్లి జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కావలిలో విలేకరులతో మాట్లాడుతూ రికవరీ చేసి ఆదుకోవాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశామన్నారు. త్వరలో దొంగల్ని పట్టుకొని రికవరీ చేస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. చోరీ జరిగి మూడు నెలలు పైబడుతున్నా పోలీసులు ఛేదించకపోవడాన్ని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. రౌండ్‌దిక్లాక్ సెక్యూరిటీ పహరాలో వున్న బృందావనం కాలనీలో జరిగిన ఈ చోరీ మిస్టరీగా మిగలడం పట్ల పోలీసుల పనితీరును కావలి ప్రశ్నిస్తోంది.